ప్రజాశక్తి

ఆదివారం 7 జనవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా






ఎస్మా ప్రతులు దహనం

అంగన్వాడీల సమ్మె ఉధృతం

(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)



విజయవాడలో ఎస్మా ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు



మచిలీపట్నంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు

ఎంపి కేశినేని వ్యాఖ్యలతో

టిడిపిలో కలకలం

- బుజ్జగించేందుకు అధిష్టానం ప్రయత్నం
- నానితో ఎంపి కనకమేడల భేటీ
- గంటన్నరపాటు ఏకాంతంగా మంతనాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, విజయవాడ

విజయవాడ ఎంపి కేశినేని నాని వ్యాఖ్యలు టిడిపిలో కలకలం రేపుతున్నాయి. పార్టీకి, ఎంపి పదవికి రాజీనామా చేస్తానని ఆయన ప్రకటించడం ఆ పార్టీ శ్రేణులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి ప్రకటనలు పార్టీకి చేటు చేకూరుస్తాయని ఆందోళన చెందుతున్నాయి. తిరువూరులో తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ అనంతరం కేశినేని నానిని టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఆ పార్టీ సీనియర్ నేతలు ఆలపాటి రాజా, కొనకళ్ల నారాయణ కలిసి ఈనెల 7న తిరువూరులో జరిగే టిడిపి సభ నిర్వహణలో ఎలాంటి జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు ఆదేశించినట్లు ఆయనకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ ఎంపి అభ్యర్థిగా వేరే వారికి అవకాశం ఇవ్వాలనుకుంటున్నారని, పార్టీ వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోవద్దని ఆదేశించినట్లు నానికి తెలిపారు. ఇదే విషయాన్ని నాని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆజ్ఞలను తూచా తప్పకుండా శిరసా వహిస్తానని వెల్లడిస్తూ మరో పోస్టు చేశారు. కానీ శనివారం ఎంపి కేశినేని తన వైఖరిని స్పష్టం చేశారు. టిడిపికి తన అవసరం లేదని చంద్రబాబు భావించిన తర్వాత ఆ పార్టీలో కొనసాగడం కరెక్ట్ కాదని, త్వరలో ఢిల్లీ వెళ్లి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి తన ఎంపి పదవికి రాజీనామా

(మిగతా 6లో)

నేడు తిరువూరులో చంద్రబాబు సభ

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో చంద్రబాబు సభ జరగనుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు చంద్రబాబు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11:15 గంటలకు తిరువూరు చేరుకుంటారు. అక్కడ అయ్యప్పస్వామి ఆలయం వద్ద జరిగే సభలో పాల్గొంటారు. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలను తరలించేందుకు టిడిపి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలోనైనా పార్టీకి తలవంపులుగా మారిన నేతల మధ్య విభేదాలు, ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలకు చంద్రబాబు ఫుల్‌స్టాప్ పెడతారో లేదో వేచి చూడాలి.

టిడిపిలో ఇమడలేను !

"ఇక మీరు పార్టీని పాలో అవ్వండి...నేను టిడిపిలో ఇమడలేను" అని వన్‌టౌన్‌కు చెందిన ఓ ముస్లిం మైనారిటీ నేతతో నాని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకటనారాయణ ప్రసాద్ (అన్న) మొదటి నుండీ ఎంపి కేశినేని అనుయాయులుగా ఉంటూ వస్తున్నారు. అయితే తిరువూరు సభ ఏర్పాట్లలో గన్నె కూడా నిమగ్నమైనట్లు సమాచారం. మరోవైపు ఇటీవల కాలంలో అధికార వైసిపితో ఎంపి కేశినేని టచ్‌లో ఉంటున్నారని, అదును వచ్చినప్పుడల్లా టిడిపి అధినాయకత్వంపైన, పార్టీపైన విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యతిరేక గ్రూపు నేతలు ఆరోపిస్తున్నారు.

అన్ని రంగాల్లో దేశాభివృద్ధికి కృషి

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాల సాధన ద్వారా అన్ని రంగాల్లోనూ దేశాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం కషిచేస్తోందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల, జగ్గయ్యపేటల్లో శనివారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని పరిశీలించారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీలో)



గ్యాస్ సిలిండర్ నమూనాను పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్, ఎంపి కేశినేని, ఎంఎల్‌ఏ జగన్మోహనరావు

అన్ని రంగాల్లో అభివృద్ధి కోసమే వికసిత్ భారత్ సంకల్ప్

కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

ప్రజాశక్తి - కంచికచర్ల : వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాల సాధన ద్వారా అన్ని రంగాల్లోనూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మార్కెటింగ్ యార్డు ప్రాంగణంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకతతో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధానమంత్రి విశేష కృషిచేస్తున్నారన్నారు. ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, నితిన్ గడ్కరీ, బిజెపి వల్లనే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని తాను ఎంతో అభివద్ధి చేసినట్లు తెలిపారు. విజయవాడలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం ప్రధానమంత్రిని కోరగా ప్రస్తుతం ఆ విషయం కేంద్రం పరిశీలనలో ఉందని తెలిపారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ, వార్డు వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) స్టేట్ ప్రోగ్రామింగ్ మేనేజర్ డా. డి.వెంకట రవికిరణ్, ఎన్‌హెచ్‌ఎం సీఏవో గణపతిరావు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకం అర్హులైన వారికి అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవర్ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డులో గల పద్మ సుందర్ రావు కళావేదికలో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆమె పరిశీలించారు అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఎన్టీఆర్ జిల్లాలో 288 ప్రాంతాల్లో ఈ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమం చేపట్టనున్నామని, ఇప్పటికే 202 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామని, మిగిలిన ప్రాంతాలలో ఈ కార్యక్రమం ఈనెల 26 నాటికి పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంపత్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీరామ్, ఫ్యామిలీ డాక్టర్ రమేష్, డి పి ఆర్ ఓ టి జయ చంద్ర పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో స్టాళ్లను పరిశీలిస్తున్న భారతి



కంచికచర్లలో డ్రోన్‌లను పరిశీలిస్తూ

కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేసిన రామిరెడ్డి

ప్రజాశక్తి - మైలవరం : చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరు రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో శనివారం ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అప్పిడి సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొలుసుకట్టు డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల పరిధిలో గల ఉపాధ్యాయుల గొలుసు కొట్టు డిప్యూటీఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయుల యొక్క ఎర్న్డ్ లీవ్స్ బిల్స్ చేయకుండా నెలలు తరబడి జాప్యం చేయడం, మండల ఎంఆర్సి కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు జీతాలు బిల్లులు, ఎస్ ఆర్ ఎంట్రీలు పేరుతో పనిచేయుచున్నారు, దీన్ని నివారించాలని లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో విసన్నపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే చైతన్య, డి వెంకటరామయ్య, జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి రామకష్ణారెడ్డి, కే రంగా, వెంకట రామా నాయక్ , వి రవి ఈ నాగేశ్వరరావు, కే అనురాధతదితరులు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఉల్లాసం

జగ్గయ్యపేట: విజ్ఞాన్ హై స్కూల్ లో ప్రారంభమైన ఆటల పోటీలు రెండవ రోజు శనివారం అత్యంత ఉత్సాహంతో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్, స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ల పర్యవేక్షణలో జరిగాయి. క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం చదువుతో ఒత్తిడిలో ఉండే విద్యార్థులకు ఈ ఆటలు మానసిక ఉల్లాసం ఇవ్వటంతో పాటు శారీరక ధారుడ్యాన్ని ఇస్తాయని, నాయకత్వ లక్షణాలు పెంచుతాయని, ఓడిన వారు క్రుంగి పోకుండా ఓటమి నేర్పిన అనుభవంతో గెలుపు కోసం కష్టపడాలని, గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి తెలిపారు. ఈ క్రీడలలో గెలుపొందిన విజేతలకు జనవరి 26 రిపబ్లిక్ డే రోజున బహుమతులు ప్రధానం చేయటం జరుగుందని స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి తెలిపారు.

ఎస్మాను, జీవో నెం 2ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - నందిగామ : అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం–2 జారీ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ ఖండించారు. శనివారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ తక్షణమే అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, ఎస్ఎఫ్ఐ నాయకులు మాధవ్,గోపి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోలేటిని కలిసిన వైసిపి పశ్చిమ ఇన్చార్జి ఆసీఫ్



ఆసీఫ్‌ను సత్కరిస్తున్న శ్రీకాంత్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్‌ని ఇటీవల విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ షేక్ అసిఫ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పశ్చిమ ఇన్‌చార్జ్‌గా నియమితులైన సందర్భంగా ఆసీఫ్‌ను తోలేటి శ్రీకాంత్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు నూతనంగా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ఒతూరు రసూల్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యలకల చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

చందర్లపాడు : ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లాంటి వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉంటేనే నియోజకవర్గాలు అభివద్ధి చెందుతాయిని ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావును ఎంపీ కేశినేని నాని ప్రశంసించారు. చింతలపాడు గ్రామంలో ఎంపి ల్యాడ్స్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌ను నాని శనివారం ప్రారంభించారు. ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ అభివృద్ధి పనులను నాని, ఎంఎల్ఎ మొండితోక కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని మాట్లాడారు. అభివద్ధిలో దేవినేని వెంకటరమణ లాగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఅని నాని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎండియు వాహనం తనిఖీ

జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమములో భాగంగా మండలములో షేర్ మహమ్మద్ పేట గ్రామములో గల రేషన్ పంపిణి చేయుచున్న ఎం డి యు వాహనాన్ని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్, మరియు ఇతర అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎం డి యు వాహనంలో బియ్యం ఇచ్చే విధానంలో తగు సూచనలు చేశారు.

నాలుగో రోజుకు దీక్షల విరమణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానం నందు భవానీ దీక్షా విరమణలు నాల్గవ రోజు శనివారం భవానీలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దీక్షల విరమణను పురస్కరించుకొని, భక్తులకు అందుతున్న పలు సదుపాయాలను క్షేత్రస్థాయిలో ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు శనివారం పరిశీలించారు. భవానీలకు అందుతున్న సతుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామరావు ఆలయ అధికారులతో కలిసి శానిటేషన్, కనకదుర్గ ప్రభ, పబ్లికేషన్ కౌంటరు, వైద్య శిబిరాలు, పబ్లిక్ అనౌన్స్ మెంట్, వైద్య సదుపాయాలు, అన్న ప్రసాద పంపిణీ తదితరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.



నేడు గ్రూప్ 2పై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : గ్రూప్–2 పరీక్షపై, సిలబస్, పరీక్షా విధానంపై 7న అవగాహన సదస్సు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ కృష్ణా – గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అవగాహన కల్పిస్తారని తెలిపారు. యుటిఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నందిగామలో రైతు పేటలో శ్రీ వెంకటేశ్వర ఏసీ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ పి.సాయిబాబు సలహాలిస్తారని తెలిపారు. గ్రూప్–2 ఎగ్జామ్స్ రాయదలుచుకున్న నిరుద్యోగ అభ్యర్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సదస్సుకు హాజరైన అభ్యర్థులకు గ్రూప్– 2 సిలబస్‌కు సంబంధించిన" భారత సమాజం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అంశాలకు" సంబంధించిన మెటీరియల్‌ను ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు.

పత్తి రైతుల ఆందోళన

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక వ్యవసాయ మార్కెట్లో పత్తి రైతులు శనివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. పత్తికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాన్ని రెండు నెలల క్రితం ప్రారంభించారు. ముందస్తుగా ఎటువంటి సమాచారం లేకుండా కొనుగోలు నిలుపుదల చేయడంతో పత్తిని అమ్ముకునేందుకు యార్డుకు తరలించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా పత్తిని యార్డుకు తరలించి కొనుగోలు చేసే నాధుడు లేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రతి కొనుగోలు నిలుపుదల చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా సమాచారం ఇచ్చినట్లయితే పత్తిని యాడ్‌కు తరలించే వారం కాదని చెబుతున్నారు. తక్షణమే యార్డులో ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతుల నుండి విషయం తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడుతానని యార్డ్‌లో ఉన్న పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాననిహామీ ఇవ్వటంతో రైతులు ఆందోళన విరమించారు.

చిన్నారులకు టీకాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యారోగ్య సిబ్బంది 5 సంవత్సరాలలోపు చిన్నారులకు, గర్భిణీకు శనివారం వ్యాధినిరోధక టీకాలు వేశారు. నగర పంచాయతీలోని వివధ వార్డు సచివాల యాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠ శాలల్లో ఈ టీకాలు వేశారు. భవిష్యత్తులో 0–5 సంవత్స రాల లోపు పిల్లలు తట్టు, కంఠసర్పి, కోరింత దగ్గు, పోలియో, మెదడువాపు, నిమోనియా వంటి వ్యాధుల బారి న పడకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకాలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ భాను మనోజ్ తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్లు కే రవి, షేక్ ఆశాబీ పర్యవేక్షణలో సచివాలయం వార్డు హెల్త్ సెక్రెటరీ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నగరాన్ని టెన్నిస్ హబ్‌గా మారుస్తాం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ నగరాన్ని టెన్నిస్ హబ్ గా మార్చడమే తమ లక్ష్యమని ఐటీఎఫ్ ఎస్వీ రామయ్య స్మారక ఎంటీ–200 టెన్నిస్ టోర్నీ డైరెక్టర్ డాక్టర్ సుడుగాని రామకష్ణ అన్నారు. స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ టెన్నిస్ అకాడమీలో శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో విజయవాడ నగరానికి టెన్నిస్లో మంచి చరిత్ర ఉందన్నారు. లండన్ కేంద్రంగా ఐటీఎఫ్ (ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్) కార్యకలాపాలు కొనసాగిస్తోందని, గత ఏడాది ఎంటీ–100ని విజయవంతంగా నిర్వహించామన్నారు. దాన్ని గుర్తించిన ఐటీఎఫ్ ఈ ఏడాది విజయవాడలో ఎంటీ –200 టోర్నీ నిర్వహణకు అనుమతించిందన్నారు. ఐటీఎఫ్ టోర్నీలే కాకుండా 'ఐటా' (ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్) సీనియర్స్ (పురుషులు), జూనియర్స్ టోర్నీని కూడా రాష్ట్ర టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు.



పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివదికి నోచుకోక అన్ని విధాల దివాలా తీసిందని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు మళ్లీ ముఖ్య మంత్రి అయ్యాక అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడిపిస్తారని గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం బిళ్లనపల్లి,కొత్తపల్లి మడిచర్ల గ్రామాలలో టీడీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, గంగానమ్మతల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబుతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అమలు చేయబోయే సూవర్సిక్స్ పథకాల గురించి వివరించారు. ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తూ కక్రసాదింపులే ధ్యేయంగా పాలనసాగిస్తున్న వైసీపీని తుంగలో తొక్కాలన్నారు. .ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అరూరి రాంబాబు, వల్లూరిపల్లి నాని, కార్యదర్శులు వెలివెల వెంకటేశ్వరరావు, కోరంరాజు, ,యార్లగడ్డ వెంకట్రావు సోదరులు యార్లగడ్డ సతీష్,చిరుమామిళ్ల సూర్యం, గుండపనేని ఉమావరప్రసాద్, మండల ఆధ్యర్థులు దయాల రాజేశ్వరరావు, వడ్డి శివనాగేశ్వరరావు పుట్టా సురేష్, కనుమ్మాను గోపి, దొంతు చిన్నా పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** రాష్ట్రాన్ని ఇటువంటి కష్టకాలంలో చంద్రబాబు నాయుడు ఒక్కడే ఆదుకోగలు గుతాడని మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమాన్ని గుడివాడ టీడీపి ఇన్ఛార్జ్ వెనిగండ్ల రాము ఆద్వర్యంలో శనివారం నందివాడ మండలం అరిపి రాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షులు ధానేటి సన్యాసిరావు, రూరల్ పార్టీ అద్యక్షులు వాసే మురళి, యార్లగడ్డ రవి, రామాపురం సర్పంచ్ కాకరాల సురేష్, మాజీ ఎం.పి.పి చాట్రగడ్డ రవి, ఉప్పల వెంకటేశ్వరారవు, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు సాల్మన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం పురిటి గడ్డ వీవర్స్ కాలనీ 48వ బూతు పరిధిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ మోర్ల. శివ, యూనిట్ ఇంచార్జ దేవా భక్తుల గోపాలకష్ణ, బూత్ ఇంచార్జ్ దివి సత్యనారాయణ, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, గ్రామ అధ్యక్షులు కైతేపల్లి శీను బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ కార్యక్రమం కంకిపాడులోని 184 బూత్‌లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చలువాది రాజా గురవయ్య, తెలుగుదేశం నాయకులు కొండ నాగేశ్వరరావు, గోగినేని వెంకట రమణ, నీరుకొండ సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో అవనిగడ్డలోని నాలుగో వార్డ్‌లో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రాం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మినీ మేనిఫెస్టో లోని హామీలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ నాయకులు బండే రాఘవ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం అనంతాయిపేట, పొట్టేలు గుంటాయి పేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కష్ణ ప్రసాద్ జనసేన నాయకులతో కలిసి శనివారం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించారు. నియోజవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన లక్ష్మీనరసింహస్వామి,,మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, గోపి నాగబాబు,సర్పంచి ఎండి రఫీ, ఎన్ ఏ బేగ్ తదితరులు పాల్గొన్నారు



హనుమాన్‌జంక్షన్‌లో...



గుడివాడలో...



చల్లపల్లిలో...

వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ప్రజాశక్తి-చల్లపల్లి : గుర్తు తెలియని వాహనం ఢీకొని చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామ దళితవాడకు చెందిన నడకుదురు రవితేజ (27) మృతి చెందాడు. వివరాలప్రకారం నడకుదురు సువార్తకు భర్త గతంలో రోడ్డు ప్రమాదం మరణిం చడంతో వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను విద్యావంతులను చేసింది. పెద్ద కుమారుడు రవితేజ ఎంబీఏ చేసి కుటుంబ పోషణ కొరకు మచిలీపట్నం ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. ప్రతిరోజు వక్కలగడ్డ నుండి మచిలీపట్నం డ్యూటీకి వెళ్తున్నాడు. శనివారం డ్యూటీకి వెళ్తుండగా శారద నగర్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మతి చెందారు. రవితేజ మూర్తి వార్త తెలుసుకున్న తల్లి, బంధువులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. మృతదేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

మద్దూరు-వణుకూరు రోడ్డును బాగుచేయాలని నిరసన

ప్రజాశక్తి-కంకిపాడు : మద్దూరు నుంచి వణుకూరు వెళ్ళు ప్రధాన రహదారిని బాగు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సంతకాలు సేకరించి నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాలుగా ప్రమాదకరంగా తయారైన ఈ రోడ్డుని బాగు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. గత ప్రభుత్వంలో పుష్కరాల సందర్భంగా ఈ రోడ్డుని చిన్న చిన్న మరమ్మత్తులు చేసి వదిలేసారని,అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదన్నారు. మద్దూరు నుండి హెవీ లారీలలో ఇసుక తరలిస్తుం డడంతో ఈరోడ్డు మరింత గతుకులమయాంగా తయారై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారుల వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల శాఖ కార్యదర్శి పి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘా మండల ఉపాధ్యక్షులు పి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ శాఖా సభ్యులు కె అప్పారావు,సాంబశివరావు, టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు నరహరిశెట్టి వెంకట సుబ్బారావును జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో విచారణ నిర్వహించగా, విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవా భవనంలో కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 100 మందికి నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. లయన్స్ ప్రముఖులు లయన్ కొసరాజు బాపయ్య చౌదరి , వైపిసి ప్రసాద్ లయన్ వెంకట సుబ్బారావు చౌదరి , చాపరాల బాలాజీ పాల్గొన్నారు.



ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాష్ట్రంలో అర్హులైన పేదలం దరికీ సంక్షేమ ఫలాలు తమ చెంతకి అందించేలా సంకల్పంతో జగన్‌మోహన్‌రెడ్డి వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టారని పామర్రు నియోజకవర్గం శాసనసభ్యులు అనిల్ కుమార్ అన్నారు. వైయస్సార్ పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వానపాముల గ్రామంలో 3000 రూపాయలు పెన్షన్ లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు పంపిణీ అందిస్తోందన్నారు. అనంతరం గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాలను ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, , ఉప్పాల రాము ఎంపీపీ గోగం సురేష్, పామర్రు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తుమ్మల ఉషారాణి, మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనర్ జాజులు చిన్నారి, సర్పంచ్ పాతూరు రమేష్ పాల్గొన్నారు.

రాజశేఖర్ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయం ఉండి శనివారం లెక్కించారు. ఆలయ ఈవో యార్లగడ్డ వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె లెక్కింపులో పది నెలలకు గాను రూ లక్ష యాభై నాలుగు వేల 102 రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. గత సంవత్సరానికి రూ 154 682 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం దేవాలయల అధికారి కే శ్రీనివాసరావు, ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు పరిసే రామారావు, గార్లపాటి గోపి ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వ్యవస్థలు కూడా భ్రష్టు పట్టిపోయాయని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. గత 18 రోజులుగా కలక్టరేట్ ధర్నాచౌక్ లో నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు శనివారం కొల్లు రవీంద్ర, సిఐటి యు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావులు మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వారి సమస్యలను పట్టించుకోకుండా ఎస్మా ప్రకటించడం ఈ ముఖ్యమంత్రి విధానం ఏంటో తెలియ జేస్తుందన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమ మహేశ్వర రావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్స్ న్యాయ సమ్మతమై నవన్నారు. కాబట్టి ప్రభుత్వం బెజషాలకు పోకుండా వెంటనే వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు, ఎస్.శివ నాగరాజు, ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతి తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు, టిడిపి నాయకులు

కోడూరు-అవనిగడ్డ రోడ్డును బాగుచేయాలి



మాట్లాడుతున్న జనసేన, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు-అవనిగడ్డ గుంతల రహదారి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోడూరు మండల జనసేన, తెలుగుదేశం పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జనసేన, టిడిపి నేతలు మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున బడేవారిపాలెం గ్రామానికి చెందిన యువకుడు గుంతల రహదారి వల్ల ప్రాణాల కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ తెలియజేస్తున్నామని అన్నారు. కోడూరు మండల వ్యాప్తంగా రహదారులు తీవ్ర అద్వాన స్థితికి చేరుకున్నాయని, ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కూడా పలు రహదారుల గురించి జనసేన, తెలుగుదేశం పార్టీ నేతలు వినతి పత్రం ఇచ్చినప్పటికీ, వెంటనే అధికారులు వచ్చి ఫోటోలు తీసుకుని వెళ్లారు తప్పితే, ఎంతవరకు ఎటువంటి పనులు చేపట్లేదన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు ఆనందరావు, ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, జనసేన పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి దామోదర్ రావు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న మహేష్, తదితరులు

భవానీలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : గిరిప్రదక్షిణ చేస్తున్న భవానీలకు 45వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం దగ్గర శుక్రవారం రాత్రి సుమారుగా 5000 మందికి కమలా పండ్లు పంపిణీ చేశారు. జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి రాంబాబు ,ఉపాధ్యక్షులు ముత్తంశెట్టి దుర్గా కిషోర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బొమ్ము రాంబాబు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి భవానీ భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్నామని, ఈసారి 45వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద భవాని భక్తులకు పండ్లు పంచడం చాలా ఆనందంగా ఉందన్నారు.

వెలంపల్లిని కలిసిన సెంట్రల్ కార్పొరేటర్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నియమితులైన మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును విజయవాడ సెంట్రల్ డివిజన్ కార్పోరేటర్‌లు, ముఖ్య నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కార్యాలయంలో వెలంపల్లి శ్రీనివాస్‌ను డిప్యూటీ మేయర్, 58వ డివిజన్ కార్పోరేటర్ అవుతు శ్రీశైలజ శ్రీనివాస్ రెడ్డి, 59వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ షాహినా సుల్తానా హఫీజుల్లా, ఇతర కార్పోరేటర్‌లు కలసి, సత్కరించారు. సెంట్రల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తామని కలసిన వారు స్పష్టంగా చెప్పారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ భాగ్యలక్ష్మి ఉన్నారు.

ఆలయంలో చండీయాగం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజలంతా సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుతూ లోకకళ్యాణార్థం జై భవాని దీక్షాపీఠం ఆధ్వర్యంలో 46వ చండీయాగం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించామని జై భవాని దీక్ష పీఠం వ్యవస్థాపకులు మద్ది మల్లికార్జునరావు గురుభవాని చెప్పారు. శనివారం వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో చండీయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిమల్లికార్జునరావు గురు భవాని మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా ఏటా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కృపతో చండీయాగాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

క్రమశిక్షణతో ఉన్నత జీవితం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రమశిక్షణతో కూడిన విద్యా భ్యాసం ద్వారా సమాజంలో గౌరవం, ఉన్నత స్థాయి జీవితం పొందవ చ్చునని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకం డరీ ఎడ్యుకేషన్ ప్రాంతీయ అధికారి శేఖర్ చంద్ర అన్నారు. ఎనికెపాడులోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల 39వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేడు విద్యాబోధనలో వచ్చిన మార్పులు ఈ తరం బాల బాలికలకు ఒక వరమన్నారు. గతంలో కంటే ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులు సరళమైన పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన వ్యాయామ ప్రదర్శనలు అద్భుతంగా సాగాయి. ముఖ్యంగా అగ్నికీలల మధ్యనుంచి విద్యార్థులు అవలీలగా దూకటం ప్రత్యేకంగా ఆకర్షించింది. చిన్నారులు ప్రదర్శించిన సంగీత, నత్య కార్యక్రమాలు అలరించాయి. విజ్ఞాన విహార ఎడ్యు కేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎం. గోవిందరావు, విద్యా భారతి క్షేత్ర శిశు వాటిక ప్రముఖ్ కోవెల శ్రీనివాసాచార్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి, డాక్టర్ ఉప్పులూరి చంద్రతేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వి.ఎస్. సీతామహాలక్ష్మి పాల్గొనగా ఉప ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ పర్యవేక్షించారు.

ఎస్మా చట్టం కాపీలు దహనం

విజయవాడ : దీక్షా శిబిరాన్ని ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ వారి ప్రతినిధుల బృందం, ప్రారంభించారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కే.ధనలక్ష్మి, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి పోలారి, ఏఐటియుసి రమేష్ బాబు, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని, పివోడబ్ల్యు నాయకులు దుర్గ, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కన్వీనర్ కషిబా, వీఆర్ ఏ సంగం రాష్ట్ర అధ్యక్షులు, ఆర్ అంజి, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ వారి ప్రతినిధుల బందం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రోజా, సుధాకర్ జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరావు దీక్షకు మద్దతు పలికి మాట్లాడారు. నేటికీ 26వ రోజుకి చేరిన కొనసాగింపులో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల దీక్షలు ప్రారంభం అయ్యాయని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ సమస్యలను పరిష్కరించకపోగా అంగన్వాడీ సెంటర్లకు ఎస్మాచట్టాన్ని, ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, అధ్యక్షులు టి గజలక్ష్మీ, యల్లారాణి, శ్రామిక మహిళా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, నాయకులు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, ఎంఎన్‌పాత్రుడు, ఎ కమల తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 26వ రోజు రోజు శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు 26వ రోజున గుర్తు చేస్తూ 26 అంకె ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలోని ఎస్మా చట్టం ప్రతులను అంగన్వాడీలు దగ్ధం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంతకుముందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు చిరుమామిళ్ల హనుమంత రావు, ఎస్.నాగమణి, బి.రాము, కోటా కష్ణ, రాంప్రసాద్, రావెళ్ళ శేషు, ఎస్.రామనాథం, పి.శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపై జీవో నెంబర్ 2 ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణం అన్నారు. **మైలవరం :** అంగన్వాడీ ఉద్యమాన్ని అణచటానికి ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 2, ఎస్మా చట్ట కాపీలను స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మైలవరం ప్రాజెక్టు సమ్మె కేంద్రం వద్ద శనివారం సిఐటియు నాయకులు, అంగన్వాడీలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి బాలకృష్ణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు. **నందిగామ :** నిర్బంధాలు ప్రయోగిస్తూ అంగన్వాడీలపై ఎస్మా చట్టం ఉపయోగిస్తూ జీవో నెంబర్ రెండు విడుదల చేయటాన్ని నిరసిస్తూ శనివారం అంగన్వాడీ వర్కర్స్ జీవో నెంబర్ 2 కాఫీలను నందిగామలో గాంధీ సెంటర్లో దగ్ధం చేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** డిమాండ్లను పరిష్కరించలేని ప్రభుత్వం సమ్మెపై ఎస్మా ప్రయోగించడం పట్ల అంగన్వాడీ కార్యర్తలు, ఆయాలు తిరువూరు లో శనివారం కన్నెర్ర చేశారు. బోసుబొమ్మ సెంటర్ లో మానవహారం నిర్వహించి ఎస్మా చట్టం జీవో కాపీలను దగ్వధం చేశారు. అంతకుముందు తహశీ ల్దా ర్ కార్యాలయం నుండి నల్ల జెండాలు పట్టుకొని బోసు బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరా వు, ఆకుల రవి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ప్రాజెక్ట్ కార్యదర్శులు ఎన్. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ



తిరువూరు



నందిగామ



మైలవరం



జగ్గయ్యపేట

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలో 12వ రోజు మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగింది. సత్యనారాయణపురం సర్కిల్-2 కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుని ఉందన్నారు. చెత్త వాసన పీల్చాలంటే ఐదు నిమిషాలు వాసన అంటాం... కానీ నగరమంతా ఆ చెత్తను కార్మికులే తొలగిస్తారని అన్నారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మొన్నటిదాకా సిఐటియుగా 102 మున్సిపాలిటీల్లో సమ్మె చేశామన్నారు. ఈ 3 రోజుల నుండి 122 మున్సిపాలిటీల్లో సమ్మె జరుగుతుందన్నారు. వార్డుల్లో చెత్త కంపు కొడుతుందన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర నాయకులు కె.తిరుపతమ్మ, జి.లక్ష్మి, విజయలక్ష్మి, కృష్ణవేణి, పద్మ, మహేష్, నరేంద్ర, బ్రహ్మయ్య, జయరావు, దుర్గారావు, సాంబులు, బుజ్జమ్మ, కుమారి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాల్గో రోజు శనివారం స్థానిక కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి నీరో చక్రవర్తికి తేడాలేదని ఎద్దేవ చేశారు. ధర్నాకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసుల రంగనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు సార్లు చర్చలకు పిలిచిందని ఒక్కసారి కూడా తాము ప్రభుత్వాన్ని కోరిన డిమాండ్‌లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, తాడి పైడయ్య, నగర ఏఐటియుసి నాయకులు మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జక్కి జేమ్స్, విక్కీ, తుపాకుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ ఆఫీసు దగ్గర నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి అప్పారావు, టీ సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కొరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), (ఏఐటియుడి) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల ముట్టడించి బైటాయించారు. పట్టణ ఎస్సై ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ విచ్చేసి కార్మికులతో సమ్మె విరమించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె నిర్మించేది లేదని చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ కార్యాలయం వద్ద వెళ్లటానికి ప్రయత్నించిన పారిశుధ్య కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్మికుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులను నెట్టుకుంటూ కార్మికులు ముందుకు సాగి మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. నందిగామ మున్సిపల్ కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - తిరువూరు : తమ సమస్యల పరిష్కరించాలని పారిశుధ్య కార్మికు లు శనివారం తిరువూరు నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. అనంతరం. పట్టణంలో భిక్షాటన చేసి కార్యాలయం ముందు వంటా వార్పు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు, నాయకులు ఆకుల రవి, యూనియన్ నాయకులు చాపలమడుగు నాగరాజు, జాల రవి, సామ్రాజ్యం, రమణ, వెంకటరమణ, కష్ణవేణి, శ్రీను పుల్లారావు వేణు మోహన్‌రావు వెంకటేశ్వరావు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విజయవాడ



తిరువూరు



నందిగామ



జగ్గయ్యపేట



ఇబ్రహీంపట్నం

ఎస్మా ప్రయోగం దుర్మార్గం

- 26వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- ఎస్మా చట్టం ప్రతుల దహనం



పామర్రులో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమస్యను పరిష్కరించడం చేతకాక పోతే తప్పుకోవాలి అంతేగానీ అంగన్వాడిలపై బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికల ముందు జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కృష్ణా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో చేస్తున్న సమ్మె శనివారం 26వ రోజుకు చేరుతుంది. అంగన్‌వాడీలపై ప్రభుత్వం మొండివైఖరి విడనాడలని ఈ నెల 6 తేదీ నుండి 10వ తేదీ వరకు 24 గంటలు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ఈ నేపథ్యంలోనే శనివారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమ మహేశ్వర రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యను పరిష్కరించడం చేతకాక పోతే తప్పుకోండి అంతేగాని పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా అంగన్వాడి లపై ఎస్మా ప్రయోగిస్తూ జీఓ 2 ను విడుదల చేయడం ఏమిటంటూ ప్రశ్నించారుతక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మాజీ మంత్రి, టిడిపి నాయకులు కొల్లు రవీంద్ర మద్దతు తెలిపారు. అనంతరం ఎస్మా చట్టం అధికార ప్రతులను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కష్ణాజిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, ఐ సి ఇ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్ ఏ ఐ టి యు సి,జిల్లా నాయకులు లింగం పిలిప్, ఏ ఐ ఎఫ్ టి యు(న్యూ) నాయకులు బి.వెంకట్రామయ్య, ఎం ఎస్ పి,జిల్లా నాయకులు కొల్లూరి బసవ, సిఐటియు జిల్లా కోశాధికారి బూర.సుబ్రమణ్యం, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, ఎండీ యూనస్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కే లక్ష్మి ,సుజాత, సౌజన్య విటలేశ్వరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడిలు చేస్తున్న సమ్మె శనివారానికి 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం ఎదురుగా అంగన్‌వాడిలు కోలాటం ఆడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, గుడ్లవల్లేరు కార్యదర్శి బివి శ్రీనివాస్, ఐద్వా నాయకురాలు రజని, యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, కార్యదర్శి తూమేటి వాణి, నందివాడ, గుడ్లవల్లేరు సెక్టార్ నాయకురాళ్లు మేరి, గీత, అమ్మాజి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో అంగన్‌వాడీలు ఎస్మా ప్రతులను దగ్ధం చేశారు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా మమ్మల్ని భయపెట్టిన భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వేమూరి. నాగేశ్వరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి సెక్టార్ లీడర్ రమాదేవి సిహెచ్ విజయలక్ష్మి, ఎం. కనకరత్నం, కాళిమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** శనివారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బండి ఆదిశేషు, ధోనే సహదేవుడు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల, జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ, కాశీ, హంస, కే విజయ రాణి, ఎం సుధారాణి తదితరులు సమ్మెను నిర్వహిం చారు. **ప్రజాశక్తి -మొవ్వ :** తమ సమస్యల సాధనకై శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలుతోపాటు సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది పై ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై నరసింహారావు తీవ్రంగా ఖండించారు. నిరాహార దీక్షలు చేస్తున్న మొవ్వఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సిబ్బంది దీక్షా శిబిరాన్ని 26వ రోజైన శనివారం సందర్శించి సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఆరు నెలలపాటు సమ్మెకాని,ఏ విధమైన నిరసనలు నిర్వహించరాదని ఆదేశించడం దారుణమని విమర్శించారు. అలాగే సమ్మె కాలంలో వేతనం పై కోత విధించడమేమిటని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, అంగన్వాడి యూనియన్ నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా చట్టం ప్రతులను మొవ్వ సెంటర్లో సిబ్బంది నినాదాలు చేస్తూ తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఎస్మాకి భయపడేది లేదని ఆల్ ఇండియా అంగన్వాడీ కార్యకర్తల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సింధు చెప్పారు. గన్నవరం లో జరుగుతున్న అంగన్వాడీల ఆందోళన శనివారానికి 27వ రోజుకి చేరుకుంది. అంగన్వాడీ ల సమ్మెకు మద్దతు తెలిపిన సింధు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని రకాలుగా బెదిరింపులకు గురి చేసిన అంగన్వాడీలు వెనక్కి తగ్గకూడదు అన్నారు. పోరాటంలో వెనక్కి వెళితే ప్రభుత్వందే పై చేయి అవుతుందని సమస్యలు పరిష్కారం కావని ప్రతి ఒక్కరూ గమనించాలని చెప్పారు. అనంతరం గన్నవరం జాతీయ రహదారి వరకు ఎండిఓ ఆఫీస్ నుంచి ర్యాలీ నిర్వహించి ఎస్మా జి .ఓ కి వ్యతిరేకంగా ప్రతులు దహనం చేశారు. **పామర్రు :** పామర్రులో నిరాహార దీక్షను ప్రాజెక్ట్ లీడర్ కే ఉమారాణి రత్నశ్రీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ మనదేశంలో కార్మికులపై నిరంకుశ చట్టాలను ప్రయోగిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ఎస్మా చట్టం ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరివింపజేశారు. ప్రాజెక్ట్ లీడ ర్లు పద్మజ, వాణి, రాజేశ్వరి. చిన్నారి, సిఐటియు నాయ కులు ఓ గంగాధర్, ఏం విల్సన్. కే నాగభూషణం పాల్గొన్నారు **.పమిడిముక్కల :** అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణమని పమిడిముక్కల మండలం లోని సిపిఎం, కాంగ్రెస్ నాయకులు ఖండించారు. మండలంలోని రైతు సంఘం నాయకులు రాజులపాటి రామాంజనేయులు, కొల్లి వెంకటరామయ్య, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భుజంగం నాయక్ ఖండించారు.



గుడివాడలో...



మచిలీపట్నంలో...



కంకిపాడులో...



అవనిగడ్డలో...



గన్నవరంలో...



మొవ్వలో...



బహుమతులు అందిస్తున్న దృశ్యం

'ఉషారామ'లో ముగిసిన యువజనోత్సవాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు బివిద్యార్ధులను సంపూర్ణం వ్యక్తిత్వం కలవారిగా తీర్చిదిద్దడమే యువజన ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని మండలంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. శనివారం ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాల యందు యువజనోత్సవాల ముగింపు సందర్భంగా రామబ్రహ్మం మాట్లాడారు. ప్రతి సంవత్సరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన తెలుగమ్మాయి పోటీలలో మొదటి బహుమతి జి భవానీ,రెండవ బహుమతి, జి జయశ్రీ,మూడవ బహుమతి, కె.మెర్సి గెలుపొందారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణ న్యాయ నిర్ణేతలు గా చీఫ్ సూపరింటెండెంట్ సౌత్ సెంట్రల్ రైల్వే సమాన హుస్సానీ, (సమాన ప్యాషన్ టెక్నాలజీ సి ఇ ఓ విజయవాడ) వ్యవహరించారు. డ్యాన్స్, సింగింగ్, మిష్టర్ పర్ఫెక్ట్, స్పాట్ ఫొటోగ్రఫీ మొదలగు పోటీలలో విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి వి కె ఎస్.ప్రసాద్, డైరెక్టర్ కె రాజశేఖర్, విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్లు గా వరప్రసాద్,నరేష్ లు సమన్వయం చేశారు..



టిడిపి కండువా కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

వెనిగండ్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన యువత టిడిపిలో రావడం అభినందనీయమని గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో స్థానిక 14వ వార్డుకు చెందిన పలు పార్టీలకు చెందిన 70 మంది యువతకు ఇన్‌చార్జి వెనిగండ్ల రాము టిడిపి పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు రాంబాబు, తదితరలు పాల్గొన్నారు.

తుపాన్ నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి -మొవ్వ : మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగానికి సంక్రాంతి నాటికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ తుపాను వచ్చి నెలరోజులు గడుస్తున్నా, అధికారులు క్షేత్రస్థాయిలో సాగుదార్ల పంటనష్టం అంచనాలు ప్రభుత్వానికి అందించినా ఇంతవరకు ఒక్క నయాపైసా కూడా పరిహారం అందించకుంటే రైతు మనుగడ ఎలా అని ప్రశ్నించారు.ఓ వైపు పంటనష్టం మరోవైపు విపరీతంగా పెరిగిన సాగుఖర్చులు రైతును కంగదీసిన నేపథ్యంలో వెంటనే పరిహారం అందించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అప్పుల ఊబిలో కూరుకు పోయిన రైతులకు కొంతైనా ఉపశమనం కలిగేలా ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహార నిధులను విడుదల చేయాలని నారాయణరావు కోరారు.

డైరీ, కేలండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 సవంత్సరపు డైరీ, క్యాలండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి శనివారం ఆమె చాంబర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఉద్యోగుల సంఘం జిల్లా జెఏసి చైర్మన్ చిట్టూరి ప్రవీణ్ కుమార్ మరియూ చిలకలపూడి యు పి హెచ్ సి,మెడికల్ ఆఫీసర్ శ్రావ్య ,పెడన ,గిలకదిండి యు పి హెచ్ సి,ల మెడికల్ ఆఫీసర్,లు గోపి,ప్రసాద్,వలి,జిల్లా ప్రోగ్రాం ఆపిసర్ శాస్త్రి, ఉద్యోగులు రఘు, అరుణ, సుధ, మురళి , కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి వితరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీభీమేశ్వరస్వామి అలయ అభివృద్ధి పనులకు రాజగోపురం నిర్మాణం కోసం శనివారం మోహనలాల్ రాజేంద్రకుమార్ తన తల్లి శాంతిదేవి జ్ఞాపకార్థం రూ. 25 వేల116లు అంద జేయడం అభినందనీయమని ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ షణ్ముగం నటరాజన్, కమిటి సభ్యులు తుం పూడి నాగవెంకట సాంబశి వరావు, జోగా సూర్యప్ర కాశరావు, రావుల కొల్లు సుబ్రహ్మణ్యే శ్వరరావు, జ్యోతుల శ్రీనివా సరావు, పోకూరి లక్ష్మీవెంకట సుబ్రహ్మణ్యం, రాజనాల శ్రీనివా సరావు పాల్గొన్నారు.



వితరణ అందజేస్తున్న దృశ్యం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

కచ్చితత్వంతో సమగ్ర భూసర్వే సమాచారం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (రీసర్వే) కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మా హామీ కార్యక్రమం కింద వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొదటిదశలో 14 గ్రామాలు, రెండోదశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల భూములకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడిన డేటాను కంప్యూటరీకరించి, భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్.. అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు సంయుక్త భాగస్వామ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు, స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూహక్కు కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించేందుకు ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించిన సమాచారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్ చేసి, జవాబుదారీతనంతో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే భూరికార్డుల అధికారి కె.శ్రీనివాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా నమోదుకావాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



ప్రజాశక్తి-విజయవాడ : ట్రాన్స్ జెండర్లు ప్రతిఒక్కరు ఓటరుగా నమోదుచేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ట్రాన్స్ జెండర్స్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ .డిల్లీరావు నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ట్రాన్స్‌జెండర్స్‌తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, వయో వద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు ద్వారానే సాధ్యపడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదై ఓటు హక్కును వినియోగించుకొవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్వరలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దష్టిపెట్టడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకొనేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నమోదు చేసుకోలేకపుతున్నారన్నారు. జిల్లాలో సుమారు వెయ్యి మందికి పైగా ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు సమాచారం ఉందని.. అయితే కేవలం 147 మంది మాత్రమే ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ఓటర్‌గా నమోదయేందుకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ట్రాన్స్ జెండర్స్ కు ఆధార్ కార్డు, డోర్ నెంబర్ తో చిరునామా సర్టిఫికెట్లను మంజూరు చేసేందుకు ప్రత్యేక నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటరుగా పేర్లను నమోదు చేసుకొనేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ట్రాన్స్జెండర్స్ కు సూచించారు. త్వరలో రెవిన్యూ , డీఆర్డీఏ, గహనిర్మాణం, నగరపాలక సంస్థ, సంక్షేమ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ట్రాన్స్ జెండర్స్‌కు సంబంధించి ఇళ్ళ స్థలాలు , పింఛన్లు , రేషన్ కార్డుల మంజూరుతో పాటు బ్యాంకుల నుండి రుణ సహాయం అందించి చిరు వ్యాపారాలను నిర్వహించుకొని ఆర్థిక ప్రయోజనం కల్పించుకొనేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, వాలంటరీ హెల్త్ సర్వీసెస్ రీజనల్ కో-ఆర్డినేటర్ బి.అపర్ణ, కష్ణ డిస్ట్రిక్ట్ సెంటర్ కో-ఆర్డినేటర్ సిహెచ్. కిరణ్ కుమార్, ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

8 నుండి విధులకు హాజరుకాలి

అంగన్వాడీ సిబ్బంది సమ్మెపై కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీవర్కర్లు ఆంధ్రప్రదేశ్ రాజపత్రం, జీవోఆర్టీ నెంబర్ 2 (మహిళా, శిశు సంక్షేమ శాఖ (06.01.2024) ప్రకారం ఈనెల 8 నుండి తమ తమ అంగన్వాడీ సెంటర్లో విధులకు హాజరు కావాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వం విధించిన గడువులోపు విధులకు హాజరుకాలని పేర్కొన్నారు. అలా హాజరుకాని వారు ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని కలెక్టర్ హెచ్చరించారు.

మెగా వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్ పేట బందర్ రోడ్‌లోని రాగూర్ స్మారక గ్రంథాలయంలో శనివారం మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిప్పరమల్లి జమాల పూర్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సుమారు రూ.5 వేల విలువ గల వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం ముదావహమన్నారు. ఈ వైద్య శిబిరంలో అమరావతి ఐ హాస్పిటల్ సారథ్యంలో డాక్టర్ నాదెండ్ల వేణు, డాక్టర్ కేతినేని శైలజ కంటి పరీక్షలు నిర్వహించారు. మిత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తరపున డాక్టర్ భాస్కర్ ప్రకాష్, కె.వి సత్యనారాయణ ఎముకలు, జనరల్ మెడిసిన్ పై అవగాహన కల్పించారు. దుహిత మల్టీ స్పెషాలిటీ డెంటల్ సెంటర్ వారు డాక్టర్ నల్లూరి శ్రీధర్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. అలాగే హియరింగ్ సొల్యూషన్స్ తరపున ఆడియాలజిస్ట్ ఏ సతీష్ వినికిడి పరీక్షను నిర్వహించారు.





చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మెగా వైద్య ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ జమ్మిచెట్టు సెంటర్ వద్ద ఉన్న చైల్డ్ వికాస్ పౌండేషన్ ఆధ్వర్యలో శనివారం విజయదుర్గా నగర్ లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కరోనా కొత్త వేరియట్ కేసులు మళ్ళీ పెరుగుతున్న తరుణంలో ప్రజలు తీసుకొవలసిన జాగ్రత్తలు, కరోనా వచ్చినపుడు పౌష్టిక ఆహారం తీసుకోవడం గురించి డాక్టరు స్వర్ణలత వివరించారు. మధుమేహం, రక్తపోటు, కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈక్యాంపులో చైల్డ్ వికాస్ పౌండేషన్ సెంటర్ హెడ్ వేంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపి కేశినేని వ్యాఖ్యలతో టిడిపిలో కలకలం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానని, దానిని ఆమోదింపచేయించుకొన్న మరుక్షణం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తానని వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తుండటంతో ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. టిడిపి రాయబారిగా ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ రంగంలోకి దిగారు. శనివారం నగరంలోని కేశినేని భవన్లో ఆయన నానితో భేటీ అయ్యారు. గంటన్నరపాటు ఇద్దరి మధ్య మంతనాలు సాగాయి. కుటుంబం అన్న తర్వాత చిన్నచిన్న గొడవలు ఉంటాయని, అవన్నీ సర్దుకు పోవాలని, రాజీనామా ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరినట్లు సమాచారం. అయితే నాని ఎలాంటి సమాధానం ఇవ్వలేదనే తెలిసింది. "పార్టీ అధినేత చంద్రబాబు మాట్లాడతారంట, మీరు ఫోన్ చేయండి" అని కనకమేడల అనడంతో ఎంపి కేశినేని ఈ విధంగా స్పందించినట్టు సమాచారం. రెండు గంటల సేపు కేశినేనితో గడిపినా మౌనమే సమాధానం అన్నట్లుగా వ్యవహరించినట్లు తెలిసింది. దీంతో సరే...ఇక వెళ్లి వస్తానని కేశినేనితో కనకమేడల చెప్పి వెళ్లిపోయినట్లు తెలిసింది. దీంతో అటు కేశినేని అనుయాయుల్లోనూ, ఇటు టిడిపి శ్రేణుల్లోనూ ఉత్కంఠ నెలకొంది. కేశినేని నాని తన రాజీనామా యోచనను వెనక్కి తీసుకుంటారా, ఆదివారం తిరువూరులో జరిగే చంద్రబాబు సభకు హాజరవుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

అధికార పక్ష ఎంఎల్‌ఎకు ప్రశంసలు

నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి పనుల్లో అధికార వైసిపి ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహన్‌రావుతో కలిసి ఎంపి కేశినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేశినేని...ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహన్‌రావును అభినందించారు. డాక్టరైనా సంపాదనకు ప్రాధాన్యతన ఇవ్వకుండా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు. దీంతోపాటు మాజీ మంత్రి దేవినేని వెంకటరమణను కూడా ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. వెంకట రమణ నిస్వార్థ ప్రజాసేవకుడని, ఈ నియోజకవర్గంలో ఆనాడు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని అభిప్రాయపడ్డారు. కొందరు నేతలు "దొంగే దొంగ దొంగ" అన్నట్లు ఉన్నారని మాజీ మంత్రి దేవినేని ఉమానుద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

విఎంసి ఎన్నికల సమయంలో అభిప్రాయ భేదాలు

విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు ముందు నుంచే టిడిపి నేతల్లో అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. అవి తీవ్రతరం కావడంతో గ్రూపులుగా చీలిపోయారు. ఎంపి కేశినేని నానికి వ్యతిరేకంగా మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, టిడిపి నేత నాగూల్ మీరా, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా, మాజీ మంత్రి దేవినేని ఉమా తదితర నేతలు పావులు కదుతుపుతూ వచ్చారు. దీంతోపాటు నానికి వ్యతిరేకంగా ఆయన సోదరుడు చిన్నిని తెరపైకి తెచ్చారు. విఎంసి మేయర్ అభ్యర్థితోపాటు కార్పొరేటర్ల అభ్యర్థుల ఎంపిక విషయంలో చినికిచినికి గాలివానలా మారింది. దీంతో టిడిపి శ్రేణుల్లో గందరగోళంగా మారింది. చివరికి ఈ పంచాయతీ చంద్రబాబు వద్దకు చేరింది. ఇరువైపుల వారిని సముదాయించి కలిసి కట్టుగా పని చేయాలని సర్దిచెప్పి పంపారు. గ్రూపు విభేదాల కారణంగానే విఎంసి ఎన్నికల్లో టిడిపి ఓటమి చవిచూసిందని, ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయని టిడిపి వర్గాలు చర్చించుకుంటున్నాయి.

మాదివాడ వెంకటకృష్ణకు ఘన స్వాగతం



మాదివాడ వెంకటేశ్వర కు ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ వెంకటకృష్ణ(క్రిస్టియన్)కు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బందరు నుండి అవనిగడ్డ చేస్తున్న ఆయనకు జీలగల గండి వద్ద 200 వందల వాహనాలలో తరలివెళ్లి ఆయనకు స్వాగతం పలికి అవనిగడ్డకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అవనిగడ్డలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటకష్ణ మాట్లాడుతూ తాను చిన్నతనంలోనే రాజకీయాల్లో ప్రవేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశానన్నారు. అనంతరం ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేయడం జరిగిందని, తాను గతంలో పనిచేసిన రాజకీయ పార్టీలు తన అవసరాన్ని వాడుకున్నాయి తప్ప తనకు తన ను నమ్ముకున్న కార్యకర్తలకు సరైన న్యాయము జరగనందుని వైసీపీ పార్టీని వదిలి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆయన ఆశయాలను ఆయన సమక్షంలో జనసేన పార్టీలో చేరాన న్నారు. ఇకనుండి పవన్ కళ్యాణ్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు పని చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గం లోని జనసేన పార్టీ కుటుంబంతో కలిసి సమస్యల పట్ల పోరాటం చేయనున్నట్లు తెలిపారు. 2024లో జరిగే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కోసం తన సాయి శక్తుల కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణా జిల్లాల పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, మోపిదేవి మండల కార్యదర్శి పోషణ రత్న గోపాల్ , చల్లపల్లి మండల కార్యదర్శి విమల కష్ణ, గ్రామ పట్టణ అధ్యక్షులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలను చైతన్యం చేసేందుకు 'జయహో బిసి' : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జయహో బీసీ కార్యక్రమం ద్వారా జైత్రయాత్రకు శ్రీకారం చుట్టామని మాజీ మంత్రి టిడిపి ,పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు.జయహెూ బీసీ రథాలను స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో శనివారం కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ బీసీలను అన్ని రకాలుగా అన్యాయం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, చిత్తజిల్లు నాగ రాము, అక్కుమహంతి రాజా, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫాం పంటతో అధిక లాభాలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు ఆయిల్ ఫామ్ పంట లాభదాయకమైందని జిల్లా హార్టికల్చరల్ అధికారి జ్యోతి అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకుల వద్ద ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఎక్కువ ఎకరాలలో ఆయిల్ ఫామ్ చెట్లు నాటడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని అన్నారు. ఆయిల్ ఫాం పంటపై సబ్సిడీ కూడా ఇస్తున్నామని రైతులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ నాగదేవికీర్తి, ఆయిల్ ఫామ్ మేనేజర్ విజయ్ ప్రసాద్, చంద్ర బాబు, మేనేజర్ శ్రీనివాస్, రైతులు లింగమనేని రామారావు బాలకష్ణ దేవరపల్లి శ్రీనివాసరావు, హనుమంతపురం వీరంకిలాకు, తాడంకి రైతులు పాల్గొన్నారు.

12వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె



గుడివాడ, ఉయ్యూరులలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - గుడివాడ : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గుడివాడ పురపాలక సంఘ కార్యాలయాన్ని శనివారం ముట్టడించారు. మున్సిపల్ కార్మికులు చేపడుతున్న నిరసన కార్యక్రమం 12వ రోజుకు చేరుకోవడంతో తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ పురపాలక సంఘ కార్యాలయ ప్రధాన గేటు ముందు కూర్చుని కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీఎం జగనన్న మా కష్టాలు పట్టించుకోకపోయినా, మీరైనా దారి చూపండంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి కార్మికులు వినతి పత్రం అందజేశారు. న్యాయబద్ధమైన తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఉద్యమం ఆపేది లేదని కార్మిక సంఘ నాయకులు స్పష్టం చేశారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివనాగేంద్రం అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె నేటికీ 12వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్మికులు ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ మహిళా సంఘం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉయ్యూరు నాయకులు చింతయ్య రామయ్య బాలకష్ణ తిలక్ శివయ్య పోతురాజు జయమ్మ సుజాత మంగ దుర్గమ్మ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సచివాలయం 1, 2 సచివాలయాల పరిధిలోని కౌతవరం జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్‌లో, పెంజంద్ర సచివాలయాల పరిధిలోని డోకిపర్రు జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్ లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ ఆటలపోటిలకు అధ్యక్షులు కొడాలి సురేష్ , ఇన్ చార్జ్ ఎంపీడీవో వి. దిలీప్ కుమార్, మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తానా, మండలంలోని గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర' కిట్ల అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: యువత ప్రతిభను బయటికి తీయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడిపోయిన బాబి అన్నారు.బాపులపాడు మండలం వీరవల్లి, నారాయణపురం గ్రామానికి చెందిన యువకులు ఆడుదాం ఆంధ్ర పోటీలు వాలీబాల్, షటిల్,ఇతర గేమ్స్ కు మండల స్థాయిలో ఎంపికయ్యారు. శనివారం వీరవల్లి పంచాయతీ ఆవరణలో పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సంబంధించిన కిట్లను సచివాలయ కన్వీనర్ మోర్ల ఆంజనేయులుతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా కోడిబోయిన బాబి మాట్లాడుతూ క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దఢత్వం సాధించడం, సంతోషాన్ని పంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. గండి చిన్నారావు,సిహెచ్ ప్రసాద్, ఎం ప్రభాకర్, పండు, శివ నాగరాజు, షేక్ కాలీషా, కమల కుమారి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి శివారు బల్లిపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన తొమ్మంద్రు జోసెఫ్ ఆటోలో ప్రయాణిస్తూ దురదష్టవశాత్తు మృతిచెందారు. ఆ కుటుంబానికి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు 1.50 లక్షలు సహాయంగా అందించారు. యార్లగడ్డ సోదరుడు యర్లగడ్డ సతీష్ బాబు, గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, గన్నవరం మండలం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కాసరనేని వెంకట పాండురంగారావు చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి డబ్బులు అందజేశారు. అదేవిధంగా ప్రసాదంపాడు ఉపసర్పంచ్ గూడవల్లి నరసయ్య 25 వేల రూపాయలు, గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసి మోహన్ 25 వేల రూపాయలు, గన్నవరం మండలం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, మరియు కాసన్నేని రంగబాబు 25 వేల రూపాయలు, నున్న వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తగరం బసవ కిరణ్ బాబు 10వేల రూపాయలు,, తెలుగు యువత నాయకులు బాపులపాడు కు చెందిన చెరుకూరి హరికష్ణ 5,000 రూపాయలు తోమంద్రు జోసఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం గా అందజేశారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న తాతినేని పద్మావతి, ఉప్పాల హారిక

రైతులకు సేవలందించడంలో కెడిసిసి బ్యాంకు ముందంజ : తాతినేని

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామీణ ప్రజలకు రైతులకు సేవలందించడంలో కృష్ణాజిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (కెడిసిసి)వాణిజ్య బ్యాంకులతో పోటీపడుతోందని ఆ బ్యాంకు చైర్పర్సన్ తాతినేని పద్మావతి పేర్కొన్నారు. శనివారం మోపిదేవి మండ లంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కష్ణ జిల్లాలో అన్ని మండలాల్లో కలుపుకొని 16 వేల కోట్ల లావాదేవీలతో రైతులకు అండగా నిలిచింది ఒక సహకారబ్యాంకేనని పేర్కొన్నారు. మండలాల్లో బ్యాంక్ కార్యకలాపాల నిర్వహణకు సొంత భవనాలు సమకూర్చుకోవడంలో కూడా బ్యాంకు ముందంజలో ఉందన్నారు. త్వరలో మోపిదేవి కష్ణా బ్యాంకు శాఖ సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకుని స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ హారిక మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని కొనియాడారు. కొక్కిలిగడ్డ కొత్తపాలెంలో సచివాలయ భవనం, కొక్కిలిగడ్డలో రైతుల ప్రయోజనం కోసం నిర్మించిన మల్టీ పర్పస్ గోదాము, మేరకనపల్లిలో నిర్మించిన సచివాలయ భవనం పిఏసిఎస్ నూతన భవనం గిడ్డంగులను నేతలు ప్రారంభించారు. పెడన నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు ఉప్పాలరాము, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కే వీర వెంకటేశ్వరరావు, మోపిదేవి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి -మొవ్వ : తమ సమస్యల పరిష్కారం కోరుతూ, ప్రిన్సిపాల్ వైఖరిని తప్పుపడుతూ స్థానిక వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ,పిజి కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది భోజన విరామ సమయంలో కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. సహ ఉద్యోగులపై అసత్య ప్రచారాలు , వేదింపులు ఆపాలని, మెమోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలకాలని, సెలవులు మంజూరులో వివక్ష వద్దని నినాదాలతో ఉన్న ప్లే కార్డులు ప్రదర్శిస్తూ క్లీన్ అండ్ గ్రీన్ తో వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఆర్ మంజుల ,ఎం నాగ పరమేశ్వరి, డాక్టర్ ఎం రజనీకాంత్, అనీల్, డాక్టర్ కె వెంకటేశ్వర్లు,మణిప్రసాద్ , డాక్టర్ పి.కష్ణమోహన్ ,రఫియా, డాక్టర్ ఎల్లి కష్ణారావు, టీ. శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : సమాజంలో నైతిక విలువలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, విద్యార్థులు వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావుఅన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని హైస్కూళ్లలో హెచ్ఎం పి. నిర్మల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 6 నుండి 9వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయస్థానాలు పొందిన విద్యార్థులకు బుధవారం మానవత సేవ సంస్థ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. గత సంవత్సరం జరిగిన ఫైనల్ పరీక్షల్లో 6 నుండి 10వ తరగతి వరకు ప్రథమస్థానం పొందిన వారికి వెయ్యిరూపాయల నగదు, ద్వితీయస్థానం పొందిన వారికి ఐదువందల నగదు,తో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేశారు. తదనంతరం విద్యార్థులకు కెరీరిగైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మారుబోయిన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, లక్ష్య సాధనకై శ్రమించి విజయాలను నమోదు చేసి ఖ్యాతి ఘడించాలని చెప్పారు. మానవతా అధ్యక్షులు ఊరెళ్ళ సుభాచారి, సెక్రటరీ కల్లేపల్లి నారాయణరావు,డైరెక్టర్ కొట్నాని రామచంద్రరావు, తదితరులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్రాంతి వేడుకలు



విజయవాడ : పిడుగురాళ్ల పట్టణానికి ఆణిముత్యంగా నిలిచిన 'శ్రీ భ్రమర వర్టెక్స్' మెగా వెంచర్లో, జనవరి 6వ తేదీ ఉదయం సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు భోగి మంటలతో ప్రారంభించిన ఈ వేడుకల్లో గాలిపటాలు, మ్యూజికల్ చైర్స్, పొంగళ్లు, హరిదాసులు, చిలక జోస్యం, గంగిరెద్దులాట, ముగ్గుల పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహించగా, పిడుగురాళ్ల పరిసర ప్రాంత ప్రజలు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల ప్రదానంతో పాటు, సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మహిళలకు, చిన్నారులకు కానుకలు అందించారు. ఈ సంక్రాంతి వేడుకలను శ్రీ భ్రమర హౌసింగ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళా రామచంద్ర రావు ప్రారంభించగా, సంస్థ డైరెక్టర్లు మారం చంద్ర శేఖర్, ఎం.ఎస్ రాజు, ఎం.పి.కె లక్ష్మీపతి రాజు, శైలారెడ్డి కోట, యడ్లపల్లి మురళీకష్ణ, రావెల గోపాలకృష్ణ పాల్గొన్నారు. చెన్నంశెట్టి సతీష్ బాబు, కల్వకోట సాయి శంకర్ తదితరులు పాల్గొని ఆహుతులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మెట్రో నగరాల్లో లభించే ఆధునిక సదుపాయాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో పిడుగురాళ్ల పట్టణంలో 120 ఎకరాల్లో 'శ్రీ భ్రమర వర్టెక్స్' మెగా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి శరవేగంగా అభివద్ధి చేస్తున్నారు. వినియోగదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మార్కెటింగ్ & అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది సమక్షంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.



ఆకట్టుకుంటున్న మ్రికండ లగ్జరీ ఫెస్టివ్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు, సంక్రాంతి పండుగ సందర్భంగా నగర వాసులకు సరికొత్త శ్రేణి వస్త్రాభరణాలు ఒకే వేదికపై అందుబాటులో ఉంచేందుకు ఔత్సాహిక యువ వ్యాపారవేత్తలు నల్లూరు కోమల అభిరామి, నల్లూరు చరిత ఆధ్వర్యంలో గురునానక్ రోడ్లోని ఎన్‌ఏసి కల్యాణ వేదికలో మ్రికండ లగ్జరీ ఫెస్టివ్ ఎక్సిబిషన్ సీజన్ 2ను ఏర్పాటు చేశారు. నేడు, రేపు రెండు రోజుల పాటు కొనసాగే ఈ ఎక్సిబిషన్‌ను నల్లూరు కోమల అభిరామి, నల్లూరు చరిత, నల్లూరు మాధవిలత, నల్లూరు అఖిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను తిలకించారు. ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వస్త్ర వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత వస్త్రాలు, కాటన్, జరీ, సిల్క్, బెనారస్, కంచి ఇలా విభిన్న శ్రేణి చీరలు, డ్రెస్సులు, డ్రెస్ మెటీరియల్స్ ప్రదర్శనలో కొలువుతీరాయి. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వాహకులు నల్లూరు కోమల్ అభిరామి, నల్లూరు చరిత మాట్లాడుతూ వీవర్స్, ఖాదీ, పాటన్ పటోలా, ప్యూర్ జరీ, బెనారస్ వస్త్రాలు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఢిల్లీ, ముంబై, అస్సాం, పూణే, హైదరాబాద్, చెన్నై నుంచి వస్త్ర వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచామని తెలిపారు. సీజన్ వన్ ఎక్సిబిషన్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, సంక్రాంతి పండుగ సందర్భంగా సీజన్ 2 ఎక్సిబిషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. నేడు, రేపు రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన ఉంటుందని, నగరవాసులు ఎక్సిబిషన్‌ను తిలకించి సంక్రాంతి పండుగ షాపింగ్ చేసుకోవాలని కోరారు.

కథకులు పరోక్ష సలహాదారులు

రవాణాశాఖాధికారి ప్రసాద్



అనగనగా కరణం కథలు పుస్తకావిష్కరణలో ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుతిమెత్తగా, పరోక్షంగానైనా పాఠకులకు మనసుకు హత్తుకునే విధంగా హితబోధలు చేయగల శక్తి మంచి కథకులకు మాత్రమే ఉందని రవాణాశాఖ అధికారి డా. యస్ఏవీ ప్రసాద్ అన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్య వేదికపై ఆయన పాత్రికేయుడు కరణం కల్యాణ కష్ణ రచించిన 'అనగనగా కరణం కథలు' సంపుటిని ఆవిష్కరించారు. కవులు, రచయితలు తమ అంతరంగ ఘర్షణను అందరికీ నచ్చేలా వ్యక్తీకరించగలగడం ద్వారా సమాజంలోని కీలక, సున్నితాంశాలపై దష్టిపెట్టేలా చేయగలుగుతారన్నారు. సభకు అధ్యక్షత వహించిన కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కథలలో, కవిత్వంలో ఉన్న రసస్ఫూర్తిని మార్కెటింగ్ మాయాజాలం నుంచి కాపాడాలంటే చిన్న కథకులను ప్రోత్సహించి, వారి రచనలను ఆదరించాలన్నారు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చక్కని కథా ప్రపంచంగా మలచినందుకు రచయితను అభినందించారు. పాత్రికేయులు నండూరి రాజగోపాల్ మాట్లాడుతూ కల్యాణ కష్ణ కథలు మధ్యతరగతి జీవితంలోని విశిష్టకోణాలను ఆవిష్కరించారన్నారు. రాసినవి కొద్ది కథలే అయినా భావవ్యక్తీకరణలో, కథనశిల్పంలో ఆయన సాధించిన పరిణితి తెలుస్తుందన్నారు. దూరదర్శన్ ప్రయోక్త పురాణం విజయదుర్గ మాట్లాడుతూ కల్యాణ్ కథల్లో మహిళా పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రచయిత కరణం కల్యాణ కృష్ణ, విమర్శకురాలు సుధామురళి ప్రసంగించారు. ఆచార్య కొత్త సచ్చినాదనంద మూర్తి రచనలు భారతీయ తాత్విక విలువలకు అద్దం పడతాయని మైనారిటీ సంక్షేమ శాఖ కమీషనర్ ఏఎండీ ఇంతియాజ్ అన్నారు. ఆయన 'ఇదీ మన భారతీయం' పేరుతో వెలువరించిన కొత్త సచ్చిదానందమూర్తి స్నాతకోత్సవ ఉపాన్యాసాల అనువాద కదంబాన్ని ఆవిష్కరించారు. సచ్చిదానంద మూర్తి తనయుడు రఘునాథ్ ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు. కుటుంబ సభ్యులు కొత్త శ్రీనివాస్ మొదటి ప్రతిని స్వీకరించారు. ఆచార్యులు, జంపాల రాజేష్, వెలగా జోషి, కొత్త రమేష్, డా. నారాయణరావు, పుస్తకమహోత్సవ సంఘం గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీడియస్పీ మోహనరావులు కొత్త సచ్చినాదనంద మూర్తి రచనాకషిని వివరించారు. డా. గుమ్మా సాంబశివరావు సభను నిర్వహించారు.



'శ్రీమదాంధ్ర మహాభారత ప్రవచనం' పుస్తకావిష్కరణలో వక్తలు



ఇదీ మన భారతీయం'పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మహాభారతాన్ని మించిన వ్యక్తిత్వ వికాస గ్రంథం లేదు

వ్యక్తుల జీవితాల కోణంలో అధ్యయనం చేస్తే మహాభారతాన్ని మించిన వ్యక్తిత్వ వికాస గ్రంధం లేదని ప్రవచనకారుడు చాగంటి కోటేశ్వరరావు చెప్పారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాధ రెడ్డి సాహిత్య వేదికపై ఆయన 'నేటి భారతంలో మహాభారత ప్రస్తావనార్హత' అనే అంశంపై ప్రసంగించారు. మహాభారత పఠనం వల్ల నిజ జీవితంలో మానవీయ విలువలు పెరుగుతాయనే నమ్మకంతోనే రాజరాజనరేంద్రుడు వ్యాసభారతాన్ని తెనిగించే పనికి సంకల్పించాడని చెప్పారు. సామాన్యులకు వేదధర్మం యొక్క మర్మం సులువుగా అందించడానికే వ్యాసుడు మహాభారతం రచించాడని ఆయన చెప్పారు. మానవులలోని అంతరంగ సంస్కారాన్ని పరిణితి చెందించే శక్తి సంస్కతికి ఉందన్నారు. అలాంటి సంస్కతిని బలంగా ప్రజలలోకి తీసుకువెళ్లగలిగే శక్తి కళలకు ఉందన్నారు. అలాంటి కళలలో సాహిత్యానికీ, కావ్యాలకు అగ్రస్థానముందన్నారు. గాంధారిలాంటి పాత్రతో 'ధర్మం ఎక్కడుందో అక్కడ విజయం కలగాలని' దీవింపజేయడం మహాభారతంలో విశిష్టత అన్నారు. బలహీనతలు ఒక మనిషిని ఎలా తల్లకిందులు చేస్తాయో, ప్రతిభ ఎంత ఉన్నా, బలహీనతలు ఉన్నప్పుడు అది ఎంత వ్యర్థమవుతుందో శల్యుని పాత్ర ద్వారా తెలుసుకోవచ్చన్నారు. సైంధవుని పాత్రను ఉదాహరణగా తీసుకుని వ్యక్తులు అహంకారం వారిని ఎంత నిర్వీర్యం చేస్తుందో తెలుసుకోవచ్చన్నారు. మహాభారతంలో ధర్మమంతా 'ఒరులేయవి యొనరించిన' పద్యంలో ఉందన్నారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుగారి 'శ్రీమదాంధ్ర మహాభారత ప్రవచనం' గ్రంధాన్ని జస్టిస్ దుర్వాసుల వి ఎస్. ఎస్. సోమయాజులు ఆవిష్కరించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కష్ణమోహన్ ప్రథమప్రతిని స్వీకరించారు. సభను నిర్వహించిన ఎమెస్కో విజయకుమార్ మాట్లాడుతూ పురాణకారుల ఆత్మను గ్రహించి, ఆ స్ఫూర్తిని శ్రోతలకు అందించగల ప్రతిభ చాగంటి కోటేశ్వరరావుగారి ప్రత్యేకత అన్నారు.

లుకలుకలు... అలకలు...



ఇటు టిడిపి శ్రేణుల పరస్పరం దాడులు, అటు వైసిపిలో అలకలు రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయి. రెండు పార్టీల నేతలు టికెట్ల కోసం రోడ్డెక్కడం, రాజీనామాలకు సిద్ధపడడం వంటి పరిణామాలతో ఆ పార్టీల్లో 'రాజకీయం' రసవత్తరంగా మారింది. టిడిపి పరంగా చూస్తే...తిరువూరు ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ పరువును బజారున పడేసింది. కేశినేని సోదరుల మధ్య విభేదాలు ఆ పార్టీని రోడ్డుకీడ్చాయి. ఈనెల 7న టిడిపి అధినేత చంద్రబాబు తిరువూరులో నిర్వహించే బహిరంగ సభ సన్నాహాల్లో భాగంగా ఈనెల 3వ తేదీన ఏర్పాటు చేసిన సమావేశంలో కేశినేని సోదరులు పరస్పరం తమ తమ అనుచరులతో బాహాబాహీకి దిగారు. ఒకరిపై ఒకరు కుర్చీలు, చెప్పులు, బకెట్లు విసురున్నారు. చివరికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి దేవదత్‌పైకీ కుర్చీ విసరడంతో పోలీసులు తమ లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. కేశినేని చిన్నిని పార్టీ కార్యాలయంలోకి రానివ్వకుండా గేటు బయట ఎంపి నాని అనుచరులు బైఠాయించడం, దీంతో చిన్ని అనుచరులూ పోటీగా బైఠాయించడంతో రెండు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. నాన్ని, చిన్ని గ్రూపుల మధ్య రావణకాష్టం గంటపాటు సాగింది. చంద్రబాబు సభ ఏర్పాట్లను కేశినేని చిన్నికి అధిష్టానం అప్పగించిందన్న ఆక్రోశంతోనే నాని దాడులకు పాల్పడ్డారన్న అంచనాకు ఆ పార్టీ శ్రేణులు వచ్చాయి. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత చంద్రబాబు చర్యలకు ఉపక్రమించారు. ఎంపి కేశినేని నానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనవద్దని ఆదేశించారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో ఎంపి సీటు ఇచ్చేది లేదంటూ తెగేసి చెప్పారు. అయితే చంద్రబాబు వైఖరి నానికి మింగుడు పడడంలేదు. పుండు మీద కారం జల్లినట్లు చంద్రబాబు తనపై చర్యలకు ఉపక్రమించినా పర్వాలేదు గానీ చిన్నిని వెనుకేసుకు రావడాన్ని నాని జీర్ణించుకోలేకపోతున్నారు. అధినేత తీరుపై ఆగ్రహంతో ఊగిపోతున్నారు. తన ఎంపి పదవికి, పార్టీకి రాజీనామా చేస్తానని నాని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో స్వతంత్రంగానైనా పోటీ చేసి మూడోసారి ఎంపిగా గెలుపొందుతానని స్పష్టం చేశారు. అలాగే వైసిపికి చెందిన నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన రావుతో కలిసి శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అధికారపక్షంతో టచ్‌లోకి వెళతాననే సంకేతం పంపారు. నాని ప్రభావం విజయవాడ ఎంపి నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలపై పడుతుందన్న ఉద్దేశంతో టిడిపి అధిష్టానం అప్రమత్తమైంది. రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్‌ను రంగంలోకి దింపి నానిని బుజ్జగించే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నానిని కనకమేడల కలిసి పలు విషయాలపై చర్చించారు. అంతేగాక ఈనెల 7న తిరువూరులో జరిగే చంద్రబాబు సభకు తన సోదరుడు కేశినేని నాని హాజరవుతారని ఆయన సోదరుడు చిన్ని ప్రకటించడం ద్వారా నానిని ఎలాగైనా బుజ్జగించాలనే ప్రయత్నం జరుగుతోంది.

అలాగే వైసిపిలో కూడా లుకలుకలు ప్రారంభమయ్యాయి. సిఎం జగన్ చేపట్టిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జుల ఎంపిక ప్రక్రియ అధికార పక్షంలోనే కలకలం రేపుతోంది. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా సిట్టింగ్ ఎంఎల్ఎ మల్లాది విష్ణుని కాదని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాస్‌ను నియమించడంతో మల్లాది అనుచరులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆందోళనలకు దిగారు. సిఎం జగన్ తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని మల్లాదికే సెంట్రల్ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. విష్ణుకు పలువురు కార్పొరేటర్లు మద్దతుగా నిలుస్తున్నట్లు చెబుతున్నారు. ఎంఎల్ఎ విష్ణును వెల్లంపల్లి కలిసినా ఆయన అలక వీడనట్లు తెలిసింది. మరోవైపు మల్లాది పార్టీ మారే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే విజయవాడ పశ్చిమం నుండి సెంట్రల్‌కు ఇన్చార్జిగా వచ్చిన వెలంపల్లికి స్థానిక నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఏ మేరకు సహకరిస్తారనేది ప్రశ్నగా మారింది. తీవ్ర అసంతృప్తిలో ఉన్న మల్లాది విష్ణు అనుయాయులు వెలంపల్లిని దూరంపెట్టే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. అలాగే తన నియోజకవర్గ మార్పుపై వెలంపల్లి శ్రీనివాసరావు కూడా అసంతృప్తితోనే ఉన్నట్లు తెలిసింది. సిఎం నిర్ణయంతో పశ్చిమం సీటు వస్తుందనుకున్న వెలంపల్లి కేడర్ కూడా షాక్‌కు గురయ్యారు. కొంతమంది కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు సిద్ధమైనా గొడవ చేయవద్దని వెలంపల్లి సర్దిచెప్పినట్లుగా తెలిసింది. అంతేగాక సిఎం జగన్‌ను కలిసి తన అసంతృప్తిని తెలియజేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏదిఏమైనా వైసిపి, టిడిపిల్లో టికెట్ల లొల్లి ఎటువైపుకు దారితీస్తుందో వేచిచూడాల్సి ఉంది.

- ఎం.బి.నాథన్

డాటా మైండ్స్ లెర్నింగ్ స్టూడెంట్ క్లబ్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్త పేటలోని పొట్టి శ్రీరా ములు చలవాది మల్లికా ర్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లో కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – డాటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డేటామైండ్స్ లెర్నింగ్ స్టూడెంట్ క్లబ్ మరియు లోగోను శనివారం కళాశాల సెక్రటరీ పడుచూరి లక్ష్మణ స్వామి చేతుల మీదగా అవిష్కరించారు. అపంతనం ఆయన మాట్లాడుతూ డేటా మైండ్స్ లెర్నింగ్ క్లబ్ ప్రధానంగా డేటా సైన్స్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్లు, డిజైన్ థింకింగ్ లేదా విస్తత శ్రేణి సబ్జెక్టు వంటి సంబంధిత అంశాలపై దష్టి పెడుతుందని మరియు సాధారణ వర్క్షాప్లు, హ్యాకథాన్లు, గెస్ట్ లెక్చర్లు లేదా ఇతర ఈవెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ క్లబ్ విద్యార్థుల కోసం మెటీరియల్స్, సాధనాలు, పరికరాలు మరియు ధవపత్రాలు, పవర్ పాయింట్లు సంపాదించడం వంటి వనరులను కూడా అందిస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి పాల్గొన్నారు.